# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## వరంగల్ హనుమకొండ

శనివారం 28 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 28, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు PAGES : 16


- మానుకోటను మరింత మంచిగ చేసుకుందాం..
- ఇక్కడికి మరిన్ని విద్యాసంస్థలు వస్తయ్
- తండాలు ధాన్యలక్ష్మి, ధనలక్ష్మితో కళ కళ లాడుతున్నయ్
- నాడు ఎట్ల ఉండె.. ఇప్పుడు ఎట్ల ఉన్నది ఆలోచించాలె..
- ఎన్నికలనంగనే ఆగం కావద్దు.. ఆలోచించి ఓటెయ్యాలె
- రైతుబంధు వద్దనోళ్లకు బుద్ధిచెప్పాలె

ధరణిని తీసేస్తమన్న కాంగ్రెస్‌ను బంగాళాఖాతంల కలుపాలె

రింగురోడ్డు లేదు, భూమి పోవుడు లేదు.. ఏదీ ఉండదని నేను గ్యారంటీ ఇస్తున్నా..





మానుకోట సభలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్న సీఎం కేసీఆర్

# మీ దీవెన ఉండాలె

IV

### అభివృద్ధి ఇట్లనే కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలె

### మహబూబాబాద్ నుంచి శంకర్‌నాయక్, వర్ధన్నపేట నుంచి అరూరి రమేశ్‌కు భారీ మెజారిటీ ఇవ్వాలె

**విలీన గ్రామాలకు ప్రత్యేక నిధులు.. సాదా బైనామాకు అవకాశం ఇస్తం**

**మహబూబాబాద్, వర్ధన్నపేట నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభల్లో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్**

**పాల్గొన్న మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్**



వర్ధన్నపేట సభలో ఎమ్మెల్యే అరూరిని గెలిపించాలని కోరుతున్న సీఎం కేసీఆర్

‘తెలంగాణల పల్లెలు, తండాల్లో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి తాండవమాడుతున్నయ్.. ఈ అభివృద్ధి ఇట్లనే కొనసాగాలంటే మీ ఆశీర్వాదం ఉండాలె.. బీఆర్‌ఎస్‌ను గెలిపించాలె’ అని ప్రజలకు బీఆర్‌ఎస్ అధినేత.. ముఖ్యమంత్రి కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం మానుకోట శివారులోని శనిగపురంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ, సాయంత్రం ఓరుగల్లు శివారులోని భట్టుపల్లిలో ఎమ్మెల్యే అరూరి రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. శంకర్‌నాయక్‌ను గెలిపిస్తే మానుకోట మరింత అభివృద్ధి చెందుతుందని, అరూరిని లక్ష మెజారిటీతో గెలిపిస్తే వర్ధన్నపేట మరింత బాగుపడుతుందని చెప్పారు. సభలకు తరలివచ్చిన జనాన్ని చూస్తే ఇద్దరి గెలుపు ఖాయమైందని, ఎండను కూడా లెక్క చేయకుండా వచ్చినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు మహబూబాబాద్‌కు మరిన్ని విద్యా సంస్థలు వస్తాయని, వర్ధన్నపేట పరిధిలో ల్యాండ్ పూలింగ్ ఉండబోదని, విలీన గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, సాదా బైనామాలకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

*- వరంగల్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ మహబూబాబాద్, (నమస్తే తెలంగాణ)*



వర్ధన్నపేట సభకు హాజరైన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు

# జననేత చెంతకు జన వరద

### మానుకోట, వర్ధన్నపేట సభలకు పోటెత్తిన ప్రజలు, అభిమానులు, గులాబీ శ్రేణులు

*జననేత.. సీఎం కేసీఆర్ చెంతకు జనవరద పారింది. మానుకోటలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్, భట్టుపల్లిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలకు గులాబీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు తండోపతండాలుగా తరలిరావడం బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగిస్తున్నంత సేపు సభికుల చప్పట్లు, ఈలలతో మద్దతు లభించింది. సభల్లో కళాకారుల ఆటపాటలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది*

*- మహబూబాబాద్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ)/వర్ధన్నపేట*

**సీఎం కేసీఆర్ ప్రసంగిస్తుండగా చప్పట్లు, ఈలలతో మద్దతు**

**ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన మహిళలు, పార్టీ ముఖ్యులు**

**ఆకట్టుకున్న కళాకారుల ఆటపాటలు**

**రెండుచోట్లా ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్**

**బీఆర్ఎస్‌లో నయా జోష్**

- మధ్య పేజీలో



మహబూబాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో కేరింతలుకొడుతున్న యువకులు